# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 22 జూన్, 2019**

**శ్రీయుత జగన్మోహన్ రెడ్డి గారికి,**
**గౌరవ ముఖ్యమంత్రి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**అమరావతి.**

సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.మధు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. **– జె.ప్రభాకర్**

**ఆర్యా!**

**విషయం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మానవ హక్కుల కమిషన్ మరియు లోకాయుక్త పదవుల ఖాళీల భర్తీ గురించి ....**

మానవ హక్కుల ప్రాధాన్యత గుర్తించి దేశంలో మానవ హక్కుల చట్టం ద్వారా జాతీయ మరియు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లు ఏర్పాటు జరిగినవి. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఛైర్మన్, సభ్యుల నియామకం లేదు. ఫలితంగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మానవ హక్కుల అతిక్రమణ జరిగిన అనేక అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళేందుకు ప్రజలకు అవకాశం లేకుండా పోయింది. గత కొన్ని సంవత్సరాలుగా వేల సంఖ్యలో అర్జీలు పరిశీలనకు నోచుకోక, పరిష్కారం కాకుండా మిగిలిపోయి ఉన్నాయి. దీని ఫలితంగా వివిధ తరగతుల ప్రజలు ప్రత్యేకించి దళిత, బడుగు, బలహీన వర్గాలు, ఇతర పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

2013లో వచ్చిన లోక్‌పాల్ మరియు లోకాయుక్త చట్టం సెక్షన్ 63 ప్రకారం ప్రతి రాష్ట్రంలోను ఒక లోకాయుక్త ఉండాలి. ఈ చట్టం వచ్చేనాటికే ఆ రాష్ట్రంలో లోకాయుక్త సంస్థ లేకపోతే ఈ చట్టం వచ్చిన సంవత్సరం లోపు ఏర్పాటు చేయాలి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లోకాయుక్త సంస్థలో ముఖ్యమైన పదవులు ఖాళీగా ఉన్నాయి. గత ఛైర్మన్ రిటైరైన తరువాత మళ్లీ నియామకాలకు చర్యలు తీసుకోనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనుక వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లోకాయుక్త, తదితర స్థానాలకు వెంటనే నియామకాలు చేపట్టాలి.

కనుక మీరు ఈ అంశాన్ని పరిశీలించి రాష్ట్రంలో మానవ హక్కుల కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఛైర్మన్, సభ్యుల పదవులు భర్తీ చేయాలని, లోకాయుక్త ఛైర్మన్ పదవిని భర్తీ చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పేనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి